# అవ్యయం

లంగరు వేసిన నౌకలు సముద్రం మధ్యలో నిలుస్తాయి

నిలిచిన నీరు పక్షిముక్కు తాకగానే వృత్తాలతో నవ్వుతుంది

చొక్కాలు తగిలించే కొక్కేలు ఏకాంతాన్నే కోరతాయి

మారు మూల స్టేషన్‌లో పోర్టర్లు కనిపించరు

వేళ్ళుకనిపించేలా కూలిన తర్వాతే వృక్షాలు అన్వేషణ ఆపుతాయి

ఎవరూ ఎగిరించలేని విమానాలు నిద్రలో రన్‌వేలను కలవరిస్తాయి

ఆహ్వాన పత్రికలు సకాలంలో కొందరికే అందుతాయి

నొప్పులతో కుమిలిపోయే రైళ్ళు  తరచు పట్టాలు తప్పుతాయి

15.05.92